
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


గురువారం 1 ఫిబ్రవరి 2024


# చదువుతోనే... అభివృద్ధి..!

- బాగా చదివుకుని ఉన్నతంగా ఎదగాలి
- గ్రామ అభివృద్ధిలో కీలకమైనవి విద్య, ఆరోగ్య రంగాలు.

**జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; గ్రామ అభివృద్ధికి విద్య ఆరోగ్య రంగాలు కీలకమైనవని, ఆ రెండు అభివృద్ధి చెందితే గ్రామమంతా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. బుధవారం నారాయణఖేడ్, సిర్గాపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ,నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు చేశారు.


వివరాలు 2లో


## మహనీయుల జీవితాలు 'స్ఫూర్తిదాయకం'

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటేల్ గూడలో చత్రపతి శివాజీ మహారాజ్, తెలంగాణ తల్లి, స్వామి వివేకానంద విగ్రహాల ఆవిష్కరణ


వివరాలు 2లో


# అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

- అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే కవ్వంపల్లి
- రూ.94.51 లక్షల అభివృద్ధి పనుల ప్రారంభం
- రూ.59.23 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన






వివరాలు 2లో


## ఆప్ గ్రేడ్ కేంద్రాల్లో... పెండింగ్ పనులు పూర్తి చేయాలి

: జిల్లా కలెక్టర్ రాజర్షి షా.




వివరాలు 6లో


## లక్డారం గ్రామ క్రషర్లలో రెండో రోజు కొనసాగిన సర్వే..!

- కొన్ని క్రషర్ల యాజమాన్యాలు భారీ ఆక్రమణలకు పాల్పడినట్లు అనుమానాలు..?
- జంకుతున్న క్రషర్ల యాజమాన్యాలు..!






వివరాలు 6లో


## బిఆర్ఎస్ హయాంలో... పల్లెల రూపురేఖలు మార్చాం..!

పెద్ద కంజర్ల, చిన్న కంజర్లలలో 3 కోట్ల 70 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




వివరాలు 5లో

# చదువుతోనే... అభివృద్ధి..!



మొదటిపేజీ తరువాయి...

నారాయణఖేడ్ మండలం పంచగామ, సిర్గాపూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను, సిర్గాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం నిర్మించిన నూతన భవనాన్ని, సర్వోదయ గ్రామసేవ ఫౌండేషన్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆమె ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యకు మించిన శక్తి ఏదీ లేదని, చదువుతోనే అన్ని విధాల వృద్ధిలోకి వస్తామన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని పట్టుదలతో చదివి, అనుకున్నది సాధించాలన్నారు. అన్నింటిని అధిగమించేలా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని, అనుకున్న గోల్ సాధించేలా నిబద్ధతతో చదవాలన్నారు. బాగా చదువుకుని సమాజంలో ఉన్నతంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.గ్రామ అభివృద్ధిలో కీలకమైనది విద్యా, ఆరోగ్య రంగాలని ఆ రెండు అభివృద్ధి చెందితే గ్రామమంతా అభివృద్ధి చెందుతుందన్నారు.సిర్గాపూర్ గ్రామాల్లో సర్వోదయ గ్రామ సేవ ఫౌండేషన్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని గ్రామ యువత ,విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించి ఆయా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ పంచాయతీల ద్వారా గ్రామ ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. గ్రామాభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని, ఏ సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి మాట్లాడుతూ, పార్టీలతో ప్రమేయం లేకుండా పార్టీ రహితంగా అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలన్నారు. గ్రామాల సర్పంచులు ఏవేని సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు.సిర్గా పూర్ పరిధిలో ఉన్న తాండాలన్నింటికీ బీటీ రోడ్స్ వేయాలని, మనూరు, సిర్గాపూర్ నారాయణఖేడ్ లలో ఆధార్ సెంటర్లు అదనంగా ఏర్పాటు చేయాలని ఆయన కలెక్టర్ ను కోరారు.అంతకుముందు కలెక్టర్ రానున్న పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా నారాయణఖేడ్ సెగ్మెంట్ కు స్ట్రాంగ్ రూమ్ లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్ల కోసం నారాయణఖేడ్ లోనిప్రభుత్వ డిగ్రీ కళాశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ఇన్కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ సుధాకర్ నాయక్, ఆర్డీఓ వెంకటేష్, మండల తాసిల్దార్లు ,ఎంపీడీవోలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం



- అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే కవ్వంపల్లి
- రూ.94.51 లక్షల అభివృద్ధి పనుల ప్రారంభం
- రూ.59.23 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మొదటిపేజీ తరువాయి...

బెజ్జంకి,సూర్యన్యూస్: అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో రూ.89.51 లక్షల నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ దుకాణాల సముదాయము, ప్రాథమిక పాఠశాలలో మూత్రశాలలు,బాలికల ప్రభుత్వోన్నత పాఠశాలలో భోజనశాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు ఎంపీపీ లింగాల నిర్మల,జెడ్పీటీసీ కడగండ్ల కవిత,సర్పంచ్ ద్యావనపల్లి మంజుల,ఎంపీటీసీ గుభిరే శారధ,ఉప సర్పంచ్ బండి వేణు యాదవ్,ఎంపీడీఓ దమ్మని రాము,ఎంపీఓ విష్ణు వర్ధన్,పంచాయతీ రాజ్ ఏఈ సమ్మయ్య,రోడ్డు భవనాల శాఖ ఏఈలు సాధిక్,హరికృష్ణలతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.మిషన్ కాకతీయలో భాగంగా రూ.30.22 నిదులతో చేపట్టనున్న ఊర చెరువు 2వ దఫా సుందరీకరణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.అనంతరం గూడెం గ్రామంలో రూ.4 లక్షలతో చేపట్టనున్న నూతన ముదిరాజ్ సామూహిక భవనం,రూ.5 లక్షలతో ఓపెన్ జిమ్,రూ. 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సర్పంచ్ దేవా రాజశ్రీ,అధికారులతో కలిసి శంకుస్థాపన చేసి యాదవ సంఘ సామూహిక భవనం,సీసీ రోడ్లను ప్రారంభించి ప్రాథమిక పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ చేశారు. అంతకుముందు మిని స్టేడియంలో జరుగుతున్న క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ కు టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుచేసిన విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,నాయకులు లింగాల శ్రీనివాస్, గూడెల్లి శ్రీకాంత్, శానకొండ శ్రావణ్, అక్కర వేణి పోచయ్య,మంకాల ప్రవీణ్,మానాల రవి,డీవీ రావు,మెట్ల నాగారాజు,జెల్లా ప్రభాక ర్,రావుల నర్సయ్య,అయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# సర్పంచుల సేవలు మరువలేనివి..!

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక తెలంగాణ గ్రామీణ అభివృద్ధి లో సర్పంచులు కీలక పాత్ర పోషించారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రశంసించారు. 5 ఏళ్ల పదవీ కాలం పూర్తి కావడంతో వారి వీడ్కోలు సందర్భంగా ఆయన మాట్లాడారు.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నూతన పంచాయతీ రాజ్ చట్టానికి రూపకల్పన చేసి గ్రామీణాభివృద్ధి కి పెద్ద పీఠ వేయడం జరిగిందన్నారు. కేసీఆర్ అడుగు జాడల్లో సర్పంచులు ముందుకు సాగడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా గ్రామ గ్రామాన స్మశాన వాటికలు చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ లు, డంపింగ్ షేడ్, నర్సరీలు, పార్కులు, క్రీడా మైదానాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ అభివృద్ధిలో కీలకపాత్ర పాత్ర పోషించిన సర్పంచుల పాత్ర మరువలేమన్నారు.దుబ్బాక నియోజకవర్గంలో అభివృద్ధి తో పాటు గత ఎన్నికల్లో ఎమ్మెల్యే గా ఘన విజయం అందించడంలో ప్రత్యేక కృషి చేసిన సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల్లో ఉన్న వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన గ్రామ పంచాయతీ పాలక వర్గంకు ధన్యవాదాలు తెలిపారు.వారి సేవలు మరువలేమన్నారు.



# మహనీయుల జీవితాలు 'స్ఫూర్తిదాయకం'

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



మొదటిపేజీ తరువాయి...

అమీన్ పూర్ మేజర్ న్యూస్ ; మహనీయుల జీవితాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.అమీన్ పూర్ మండల పరిధిలోని పటేల్ గూడలో ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహం, స్వామి వివేకానంద, చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలను సాయంత్రం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పూర్తి పారదర్శకతతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున మహనీయుల విగ్రహాలను సొంత నిధులతో ఏర్పాటు చేశామని తెలిపారు. మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని యువతకు సూచించారు. పటేల్ గూడా గ్రామ వ్యాప్తంగా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం పట్ల గ్రామపంచాయతీ పాలకవర్గానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ దేవానందం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నితీషా శ్రీకాంత్, గ్రామ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం 1 ఫిబ్రవరి 2024

# పదవి కాలం ముగిసిన సర్పంచులకు సన్మానం

## – ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్



రాయపోల్, మేజర్ న్యూస్: ప్రజల కష్టనష్టాల్లో ఐదేళ్ల పాటు అండగా ఉండి, ప్రజా సమస్యలు తీర్చుతూ, నిత్యం ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచిన నేతలు సర్పంచులు అని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య అన్నారు. రాయపోల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీ తత్వం తో పని చేసిన నేతలు రాయపోల్ మండల సర్పంచులు అని, ఎన్నో కష్టాలు పడి గ్రామాలను అభివృద్ధి చేసుకున్నారనీ, రాయపోల్ మండలం లోని గ్రామాలలను అభివృద్ధి లో రాష్ట్రంలోనే ముందుంచారని కొనియాడారు. మాజీ ముఖ్య మంత్రి కేసిఆర్ వల్ల ఈ ప్రాంతం అభివృద్ధిలో చాలా ముందు ఉందని, ప్రతి గ్రామానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు అని, గ్రామాల అభివృద్ధి లో సర్పంచ్ ల పాత్ర ఎంతో కీలకమైనది అని, సర్పంచ్ పదవి అనేది ముళ్ళకిరీటం వంటిదని, నిధులు ఉన్నా లేకున్నా, గ్రామ అభివృద్ధిని కుంటు పడకుండా జాగ్రత్త పడతారని, అంతే కాకుండా ప్రజలకు సేవ చేయాలనే తపన చాలా ఉంటుందని, అందువల్ల ప్రభుత్వాలు నిధులు ఇచ్చినా, ఇవ్వకున్నా కొన్ని పనులు సొంత డబ్బులతో చేస్తున్నరని అన్నారు. చెత్త సేకరించే ట్రాక్టర్లకు డీజిల్ కు డబ్బులు లేకున్నా కొన్ని గ్రామాల్లో సర్పంచుల జేబుల్లో నుండి డబ్బులు పెట్టి డీజిల్ పోయించి చెత్త సేకరణ చేపించారని, అంతే తప్ప నిధులు లేవని, నిధులు వచ్చే వరకు పనులు చేయమని ఎవరూ అనలేదని, సర్పంచుల నిబద్ధత, అంకిత భావానికి ఇదే నిదర్శనమని వారు తెలిపారు. అదృష్టం ఉంటే తప్ప ఊరికి సేవ చేసే అవకాశం దొరకదని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంలో పల్లెలు, తండాలు గ్రామ పంచాయతీలు గా మారి అభివృద్ధి లో దూసుకు పోతున్నాయని, కొన్ని గ్రామ పంచాయతీ లకు పెండింగ్ బిల్లులు రాలేదని, త్వరలోనే వచ్చే విధంగా కృషి చేస్తామని, పెండింగ్ బిల్లుల విషయంలో సర్పంచ్ లు అసంతృప్తి చెందకూడదని తెలిపారు. గ్రామాలలో పనిచేసిన వాళ్ళకి గౌరవం ఎప్పుడైనా దక్కుతుందనీ, ఐదు సంవత్సరాల పదవి కాలంలో గ్రామాల లో జరిగిన అభివృద్ధి రేపటి తరాలకు దిశా నిర్దేశనం చేస్తుందని అన్నారు. అనంతరం సర్పంచులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ పాలక వర్గం సహకారం అధికారుల సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకున్నామని, పదవి కాలం లో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు పెండింగ్ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచుల కష్టాన్ని గుర్తించి వారి కి సన్మానం చేసిన ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ . ఈ కార్యక్రమంలో ఎంపిడివో మున్నయ్య, ఎంపీ ఓ లక్ష్మీనారాయణ, ఏపీవో రాములు, ఆయా గ్రామాల సర్పంచులు, వెంకట నరసింహారెడ్డి, హనుమండ్ల మౌనిక రాజు రెడ్డి, శోభ, చందు, స్వామి, కర్ణాకర్ ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు ఫార్వాజ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# ఫెర్టిలైజర్ షాప్స్‌ని తనిఖీలు చేస్తున్న

## – జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్



కోహెడ మేజర్ న్యూస్:మండలంలోని బస్వాపూర్ గ్రామంలోని ఫెర్టిలైజర్ షాప్స్ ని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన ప్రతి డీలర్ 10 టన్నుల యూరియా తగ్గకుండా స్టాక్ చూసుకోవాలి అని చెప్పారు.ప్రతి డీలర్ పోస్ట్ మెషీన్ ద్వారానే అమ్మకాలు జరపాలి,స్టాక్ బుక్, బిల్ బుక్ కలిగి ఉండాలి,ప్రతి రైతు తప్పకుండా బిల్ రశీదు తీసుకోవాలి అని చెప్పారు.అలాగే ప్రతి రైతు ఎరువులు తీసుకునే రైతులు తప్పకుండా వారి ఆధార్ కార్డు తీసుకొని రాగలరు.అలాగే ఎక్కువ మొత్తంలో యూరియా వాడరాదు అని చెప్పారు . ప్రస్తుతం వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంది దాని నివారణకు రైతులు 3జీ గుళికలు 10 కిలోలు లేదా కార్తప్ హైడ్రోక్లోరైడ్ 4జీ గుళికలు 8 కిలోలు ఇసుకలో కలిపి బురద పదనలో చల్లుకోవాలి అని సూచించారు.ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్, విస్తరణ అధికారి కీర్తన పాల్గొన్నారు.

# మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపిస్తమని..

## దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నెబోయిని అశోక్ గౌడ్.



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంటు సభ్యున్ని అధిక మెజారిటీ తో గేలిపిస్తామని దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నేబోయిని అశోక్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి జరిగిందని పేద రైతులకు ప్రజలకు మేలు చేసిందని తెలిపారు. ఈ పదిన్నర కాలంలో భారత రాష్ట్ర సమితి పార్టీ తెలంగాణా రాష్ట్రం వస్తే ఉద్యోగాల నియామకాలు జరుగుతాయనిఎంతో ఆశతో ఎదురు చూసిన నిరుద్యోగ యువతకు నిరాశ కలిగించే పని చేసిందని. సాగు నీరు రైతులకు అందజేస్తామని రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆవేదన వెలిబుచ్చారు. కల్వకుంట్ల కుటునీబమే ఉద్యోగాలు చేశారని. ఆర్థిక లావదేవీలకు పాల్పడ్డారని రాష్ట్రన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బి ఆర్ ఎస్ పార్టీ దేనని అన్నారు. ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజారిటీ తో గేలిపిస్తమని నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ సైనికులుగా పని చేస్తామని అన్నారు. చక్రధర్ గౌడ్ ని కలసిన సందర్భంగా మాట్లాడారు. ఈ కాంగ్రెస్ పార్టీ అయంలో తెలంగాణా రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లో ఎంతో పురోభివృద్ధి చెందుతుందని ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు.

# సిడిపిఓకు సమ్మె నోటీసు ఇస్తున్న అంగన్ వాడి టీచర్స్

## ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ లో అంగన్ వాడీ టీచర్స్,హెల్పర్స్ అందరూ పాల్గొంటారని తెలియజేస్తూసి ఐ టి యు అధ్వర్యంలో బుధవారం రోజు దుబ్బాక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సి డి పి ఓ కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని సి ఐ టీ యు జిల్లా కోశాధికారి జి. భాస్కర్ తెలిపారు.అనంతరం అయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ కార్మిక సంఘాలు, వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు మరియు సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ -వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక) 2024 ఫిబ్రవరి 16న అఖిల భారత స్థాయిలో కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంద్ కు పిలుపునిచ్చారని తెలిపారు. ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని, అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం రూ.26,000/-లు చెల్లించాలని,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించి, రిటైర్మెంట్ పెన్షన్ రూ.10,000/-లు చెల్లించాలని,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను,విద్యుత్ సవరణ బిల్లు- 2022ను వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల వాటాలు అమ్మడం, ప్రైవేటికరణ చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. జాతీయ నూతన విద్యా విధానం (ఎన్ ఇపి) 2022ను రద్దు చేయాలని కోరుతూ 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ లో అంగన్ వాడీ టీచర్స్,హెల్పర్స్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి యూనియన్ జిల్లా కోశాధికారి జి. పద్మ, టీచర్స్ నాగరాణి, జ్యోతి, రమా, యశోద, దీనమ్మ, అనురాధ, రేఖ, సునంద తదితరులు పాల్గొన్నారు.

# తీగలకుంటపల్లి సర్పంచ్ పాలకవర్గం ఆత్మీయ వీడ్కోలు సన్మాన



కోహెడ మేజర్ న్యూస్ : తీగలకుంటపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకల చంద్రశేఖర్ రెడ్డి పాలకవర్గం తమ పదవీ కాలం 2019-2024 జనవరి 31 తో ముగుస్తున్నందున గ్రామ యువకుల అధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో సన్మానిస్తూ ఆత్మీయ వీడ్కోలు సమావేశంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి ముంజ గోపి, పంచాయతీ కార్యదర్శిశ్రీనివాస్,వార్డు సభ్యులు కొమ్మిడి సంజీవరెడ్డి,వట్టిపల్లి మాధవరెడ్డి,వట్టిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఇట్టిరెడ్డి రజినీకాంత్ రెడ్డి,ఇట్టిరెడ్డి భగవాన్ రెడ్డి,ఇట్టిరెడ్డి అమర్ రెడ్డి, మూల రాజిరెడ్డి, దయ్యాలు రాజు, దయ్యాలు మహేందర్,తడకల సంజీవరెడ్డి,పెరుగు గణపతి రెడ్డి,మ్యాకల మహేందర్ రెడ్డి,మెతుకు శ్రీనివాస్ రెడ్డి, జాలిగాం ఎల్లయ్య, తాడిచెట్టు రాజు, మెట్టు అజయ్ రెడ్డి, ఇట్టి రెడ్డి హరీష్ రెడ్డి, రేవోజు అరవింద్, రాగుల బాలరాజ్, రేబోజు సరోజన,గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యా హక్కు చట్టానికి విరుద్ధంగా వ్యవహరించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

**ఏఐపిఎస్ యూ సిద్దిపేట జిల్లా నాయకులు అప్పాల కృష్ణ**




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా కొండపాక మండలం మర్పడగ ప్రభుత్వ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులను స్కూల్ సమయంలో యూనిఫామ్ లోనే అధికారికంగా మతపరమైన కార్యక్రమంలో గ్రామ పంచాయితీ నుండి మల్లన్న ఆలయం వరకు నృత్య ప్రదర్శన చేపిస్తు విద్యార్థులను తీసుకెళ్లారనీ ఏ ఐ పి ఎస్ యు సిద్దిపేట జిల్లా నాయకులు అప్పాల కృష అన్నారు. ఈసందర్భంగా వారు బుధవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ స్కూల్ పీఈటి సతీశ్ కుమార్ కూడా ఆయన ఉపాధ్యాయుడు అని మర్చిపోయి డ్యూటీ సమయంలో పాల్గొనడం ఏంటని ప్రశ్నించారు.సెక్యులర్ విద్య సంస్థలలో మతపరమైన కార్యక్రమాల్ని నిషేదించాలని అన్నారు.విద్య హక్కు చట్టానికి విరుద్ధంగా వ్యవహరించిన మర్పడగ హెడ్ మాస్టర్ భైరయ్య మరియు పీఈటీ తోట సతీష్ ల పై తక్షణమే డీఈవో చర్యలు తీసుకోవాలనీ లేనిపక్షంలో కలెక్టర్ కి ఫిర్యాదు వు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ పి ఎస్ యు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలి

**: మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్: యువత స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలని జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి అన్నారు.బుధవారం బొల్లారం పురపాలక సంఘం పరిధిలోని కొత్త బస్టాండ్ దగ్గర మహీందర్ నూతన ఎలక్ట్రికల్ షాపు ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కొలన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెంది, యువత కు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని, వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మనిసిపల్ కౌన్సిల్లర్లు బీరప్ప యాదవ్, రత్నం,బొల్లారం వాసులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

**గుమ్మడిదల మండలంలో రెండు కోట్ల 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

**: పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



గుమ్మడిదల మేజర్ న్యూస్:ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ ప్రణాళికబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి, వీరన్న గూడెం, గుమ్మడిదల గ్రామాలలో రెండు కోట్ల 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సిసి రోడ్లు, బీసీ కమ్యూనిటీ హాల్, వీధి దీపాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులతో పాటు పరిశ్రమల సహకారంతో శరవేగంగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు.గ్రామాల అభివృద్ధికి పరిశ్రమలు సామాజిక దృక్పథంతో ముందుకు రావాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి కుమార్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.జిన్నారం మండల పరిధిలోని సోలక్పల్లి, ఇమామ్ నగర్ గ్రామాల పరిధిలో 25 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో చేయబడిన పల్లె ప్రకృతి వనం, తెలంగాణ క్రీడా ప్రాంగణం, యుజీడీలను ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడవ రోజు తిరుమల పాదయాత్ర

**సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత వి.చంద్రారెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ నుండి కాటారం చంద్రశేఖర్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో 11 మంది తిరుమల తిరుపతి'కి పాదయాత్రగా వెళ్తున్న వారిని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి బుధవారం కర్నూల్ జిల్లా ఓర్వకల్ దగ్గర కలుసుకుని వారికి పండ్లు ఇచ్చి శాలువాలతో సత్కరించారు.పాదయాత్ర సజావుగా జరగాలని మనసారా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, సంపత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ కృషితో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో

## జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫర్నిచర్ డొనేట్ చేసిన యాజమాన్యం



జిన్నారం మేజర్ న్యూస్:ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కావలసిన ఫర్నిచర్ కోసం జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ న్యూ ల్యాండ్ పారిశ్రామిక యాజమాన్యనికి విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించిన న్యూ ల్యాండ్ పారిశ్రామిక యాజమాన్యం జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఫర్నిచర్ సమకూర్చడం జరిగింది. పంపించిన ఫర్నిచర్ ని, (ఫ్రిడ్జ్. ఆర్వో వాటర్ ఫిల్టర్. పల్స్ మిషన్స్. ప్రింటర్.) జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ న్యూ లాండ్ పరిశ్రమ ప్రతినిధులు చేత ప్రారంభించడం జరిగింది...ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ మేము కోరిన వెంటనే పరిశ్రమ యజమాన్యం స్పందించి ప్రజలకు కావలసిన వస్తువులను ఫర్నిచర్ ను పంపించడం చాలా సంతోషకరంగా ఉందని అలాగే జిన్నారం మండలంలోని వివిధ గ్రామలలో కూడా సిఎస్ఆర్ నిధులతో న్యూ ల్యాండ్ పరిశ్రమలు తమకు తోచిన సహాయకారాలు అందించేలా కృషి చేయాలని కోరుకున్నారు. ప్రజలకు పరిసయజమాన్యాలకు చేదోడు వాదోడుగా సహాయ సహకారాలు అందిపించుకొని గ్రామ ప్రజలు గ్రామపంచాయతీలు అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు... న్యూ ల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజలకు హాస్పిటల్స్ కి స్కూల్ కి మేము తోచిన సహాయ సహకారాలు అన్నివేళలా అందిస్తామని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.. న్యూ ల్యాండ్ పరిశ్రమ యజమాన్య ప్రతినిధులకు ఎంపీపీ. హాస్పిటల్ సిబ్బంది నాయకులు శాలువాతో సత్కరించి అభినందించారు.అలాగే జిన్నారం ఎంపీటీసీ లావణ్య నరేష్ మాట్లాడుతూ న్యూ ల్యాండ్ పరిశ్రమ యాజమాన్యానికి పాఠశాల విద్యార్థులకు కావాల్సిన ప్రొజెక్టర్, విద్యార్థిని విద్యార్థులకు కావలసిన ల్యాబ్స్ పరికరాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో న్యూ లాండ్ పరిశ్రమ ప్రతినిధులు హేమచంద్ర, డి వి రెడ్డి, సిహెచ్ రవి, శ్రీ హర్ష రామకృష్ణ,జిన్నారం ఎంపీటీసీ లావణ్య నరేష్ ,డాక్టర్ తారక్, కోమల్ బాల్ రాజ్, శివతేజ, వార్డ్ సభ్యులు నవ్య మహేందర్, శ్రీధర్. శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, పల్నాటి భాస్కర్, కొటేష్ ప్రవీణ్ మల్లేష్ అశోక్, సాయి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు ఘనంగా సన్మానించిన పేట సర్పంచ్



పెద్ద శంకరంపేట్.మేజర్ న్యూస్ : సర్పంచ్, వార్డు సభ్యుల పదవీకాలం ముగిసినందున పెద్ద శంకరంపేట గ్రామపంచాయ తీలో బుధవారం సర్పంచ్ అలుగుల సత్యనారాయణ వార్డు సభ్యులకు. పంచాయతీ సిబ్బందికి శాలువాతో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పదవీకాలంలో పెద్ద శంకరంపేట అభివృద్ధికి సహకరించిన వార్డు సభ్యులకు.. గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్.. ఉప సర్పంచ్ దశరథ్.. ఈవో వెంకట రాములు.. వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు మహాదేవ్ కృతజ్ఞత సభ



కొండపాక మేజర్ న్యూస్ : ప్రజా ప్రతినిధులుగా చేసిన సేవలకు ప్రజల నుండి పొందిన మన్ననలు అన్ని సహకరించిన అధికారులకే చెందుతాయని దుద్దెడ గ్రామ సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్ గౌడ్ అన్నారు. స్థానిక దూసకుంట నల్ల పోచమ్మ దేవాలయం వద్ద బుధవారము దుద్దెడ గ్రామ అధికారులకు కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గడిచిన 5 సంవత్సరాలలో తనకు సహకరించిన మండల స్థాయి అధికారులతో పాటు స్థానిక పంచాయతీ సిబ్బంది, పంచాయతీ పాలక వర్గం, వైద్య ఆరోగ్య సిబ్బంది , రెవెన్యూ, విద్యుత్ అధికారులు, సిబ్బందిని, ఘనంగా సర్పంచ్ మహాదేవ్ ఘనంగా శాలువాతో సత్కరించి మేముంటలు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్నా ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో రామిరెడ్డి డిప్యూటీ తహసిల్దారు నీలిమ తదితరులు మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలు పాటు ప్రజలకు సేవలు అందించి కష్టసుఖాలలో భాగం పంచుకున్న సర్పంచ్ మహాదేవ్ సహా పాలకమండలి సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులను అధిరోహించాలని ఆశ భావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గురజాడ బాలాజీ, ఉపసర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, వార్డు సభ్యులు కొమ్ము స్వామి, కాట రమేష్, పకృత, పంచాయతీ కార్యదర్శి చక్రపాణి, మండల బరాస అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ శివకుమార్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మంచాల శ్రీనివాస్, పిల్లి నాగరాజు, ఏవో ప్రియదర్శిని, ఆర్ఐ బాలకిషన్, సీనియర్ అసిస్టెంట్ సురేష్, పి ఆర్ ఏ ఈ తిరుపతిరెడ్డి, విద్యుత్ ఏఈ నర్సింలు, అంగన్వాడీ టీచర్లు, విఓఏలు, సిఏలు పాల్గొన్నారు.

# బిసిలకు రాజకీయంగా తగిన గుర్తింపు ఇవ్వాలి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బిసిలను రాజకీయంగా ముందుకు రాకుండా అనేక పార్టీ లు కుట్రలు పన్నుతున్నాయనీ బీసీ సంఘం నాయకులు ప్రశాంత్, నవీన్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో బుధవారం రోజున అన్ని రాజకీయ పార్టీల బిసి నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థ ఎన్నికలలో, నామినేటెడ్ పదవులలో బిసిలకు పెద్ద పీట వెయ్యాలన్నారు. బిసి జనాభా ప్రాతిపదికన పదవులను కేటాయించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం లో సుమారు 80% జనాభా బిసిలే ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఒక్కసారి బిసి నాయకుడు కూడా పార్లమెంట్ కు ఎన్నిక కాకపోవడం బాధాకరం అన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీలు కూడా బిసిలకి టికెట్ ఇచ్చి బిసిల గౌరవాన్ని కాపాడాలనీ కోరారు. బిసిలకు టికెట్ ఇవ్వకుండా రాజకీయం గా బిసిలను అణిచివేయాలని చూస్తే స్వంత్ర అభ్యర్థిగా ఒక బిసి నాయకుడిని ఎన్నికల్లో పోటీకి దింపి గెలిపించుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంకటి నవీన్ గౌడ్, పడిగే ప్రశాంత్ ముదిరాజ్, వల్లపు పవన్ కుమార్,సంతోష్ గౌడ్,భార్గవ్ గౌడ్, నిమ్మల అరుణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు .

# జోనల్ కమిషనర్ కలిసిన కార్పొరేటర్ పుష్ప నగేష్





రామచంద్రపురం మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ బాధ్యతలు తీసుకున్న శ్రీ స్నేహ శబరీష్ మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు తీసుకునేందుకు శుభాకాంక్షలు తెలిపిన రామచంద్రపురం కార్పొరేటర్ పుష్పనగేష్ .అనంతరం రామచంద్రపురం డివిజన్ అభివృద్ధికై చేర్పించడం జరిగింది.అలాగే ఆర్సిపురంలో ఉన్న బాలవిహార్ పార్క్,శ్రీనివాస్ నగర్ కాలనీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్,కాకతీయ నగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్,ఓల్డ్ ఆర్సిపురం మెట్ మార్కెట్,హిందూ స్మశవాటిక,బస్సు రూట్ విస్తరణ,డివైడర్ తో సెంటర్ లైటింగ్ కొరకు ఓవర్ వ్యూ గా కంప్యూటర్లో పూర్తిగా స్థలాలు చేయించడం జరిగింది.త్వరలోనే సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలిసి మీరు తెలిపిన అభివృద్ధి పనుల గురించి సమీక్షా నిర్వహించి,పర్యటిస్త అని హామీ ఇచ్చిన జోనల్ కమిషనర్ గారు.అలాగే పై తెలిపిన పనుల కొరకు నిధులు కూడా మంజూరు చేయిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది.

# కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్

ఝరాసంగం,మేజర్ న్యూస్: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డించాలని ఝరాసంగం తహశీల్దార్ సంజీవరావు సూచించారు.ఝరాసంగంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం ను బుధవారం ఆయన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించాల్సిన భోజనంలో ఆకు కూరలు, నెయ్యి, పెట్టాల్సి ఉండగా కట్టుచారు, వంకాయ మాత్రమే విద్యార్థులకు పెట్టడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేసి నాణ్యతను తెలుసుకున్నారు. అలాగే పాఠశాలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు.



## గ్రామాభివృద్ధి సహకరించిన గ్రామస్తులకు సర్పంచ్ కృతజ్ఞతలు



మునిపల్లి : మండలంలోని బుసారెడ్డిపల్లి గ్రామాభివృద్ధికి సహకరించిన గ్రామస్తులకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక కృతజ్ఞత తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచుల పదవి కాలం ముగిసిన సందర్భంగా బుధవారం నాడు మండల పరిధిలోని బుసారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని గ్రామస్తులు సన్మానించి మేమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా గత ఐదేళ్ల నుంచి గ్రామాభివృద్ధి కోసం కృషి చేసిన గ్రామ సర్పంచ్ మంతూరి స్వప్న శశికుమార్, ఉప సర్పంచ్ గడీల రమేష్, వార్డు సభ్యులకు గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ మంతూరి స్వప్న శశికుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. తనపై నమ్మకంతో గత ఎన్నికల్లో తనను గెలిపించిన గ్రామ ప్రజలందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధి కి ఎంతగానో కృషి చేశానన్నారు. అందుకు గ్రామాభివృద్ధి కోసం సహకరించిన గ్రామ ప్రజలందరికి గ్రామ సర్పంచ్ స్వప్న శశికుమార్, ఉప సర్పంచ్ రమేష్‌లతోపాటు వార్డు సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలో...

# పల్లెల రూపురేఖలు మార్చాం

**పెద్ద కంజర్ల, చిన్న కంజర్లలలో 3 కోట్ల 70 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం**

: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ది కాలంలో గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చామని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి తార్కానంగా తీర్చిదిద్దామని శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం పెద్ద కంజర్ల, చిన్నకంజర్ల గ్రామాలలో మూడు కోట్ల 70 లక్షల రూపాయల అంచనా వేయడంతో చేపట్టిన సిసి రోడ్లు, మహిళా భవనం, కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.రెండు కోట్ల 85 లక్షల రూపాయలతో ఆధునిక వసతులతో విశాలమైన ప్రాంగణంలో ప్రజల సౌకర్యం ఫంక్షన్ హాల్ నిర్మించామని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో వివాహది శుభకార్యాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, సర్పంచులు రాజ్ కుమార్, నారాయణ రెడ్డి, ఎంపీటీసీ వెంకటరెడ్డి, పంచాయతీరాజ్ డి ఈ సురేష్, సీనియర్ నాయకుడు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ హరిశంకర్ గౌడ్, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



రేగోడు సూర్య - మేజర్ న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ రేగోడు మండలంలోని పోచారం గ్రామంలో బుధవారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీల్ కుమార్, ఉప సర్పంచ్ లక్ష్మీ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రాములు, ఉపాధ్యక్షులు సాగర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లక్డారం గ్రామ క్రషర్ల లో రెండో రోజు కొనసాగిన సర్వే..!

- కొన్ని క్రషర్ల యాజమాన్యాలు భారీ అక్రమణలకు పాల్పడినట్లు అనుమానాలు..?
- జంకుతున్న క్రషర్ల యాజమాన్యాలు..!





పటాన్ చెరు రూరల్,మేజర్ న్యూస్.; పటాన్ చెరు మండల పరిధి లక్డారం గ్రామ క్రషర్ల వద్ద రెండవ రోజు సర్వే కొనసాగింది.అయితే ఈ సర్వేలలో పలు ఆక్రమణలు వెలుగు చూసినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కొన్ని క్రషర్ల యాజమాన్యాలు అనుమతులకు మించి భారీ ఎత్తున ప్రభుత్వ భూములను ఆక్రమించి మైనింగ్ నిర్వహించినట్లు అనుమానాలు వెలబడుతున్నాయి.పది రోజులపాటు కొనసాగే ఈ సర్వేలలో పటాన్చెరు, అమీన్పూర్,జిన్నారం, కంది మండలాల అర్.ఐ లు,సర్వేయర్లు,మైనింగ్ శాఖకు చెందిన అధికారులు పాల్గొని ముమ్మరంగా సర్వేలు నిర్వహిస్తున్నారు.ఇక్కడ మొత్తం 37 క్రషర్ల ఉండగా అందులో రెండు క్రషర్లు రుద్రారం గ్రామ పరిధిలో ఉన్నాయి.సర్వే కోలత యంత్రాలు ఒకటే ఉండటంతో అధికారులకు ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో వారం రోజులపాటు జరగాల్సిన సర్వేలు 12 రోజులపాటు ఈ సర్వేలు జరగనున్నట్లు తెలుస్తుంది. ఈ సర్వే వల్ల కొందరు క్రషర్ల యాజమాన్యాలకు భారీ ఎత్తున జరిమానాలు విధించే అవకాశాలు కనిపిస్తున్నట్లు వినికిడి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తో లక్డారం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సర్వేలు సంపూర్ణంగా నిర్వహించి ఆక్రమణలకు పాల్పడ్డా క్రషర్ల యాజమాన్యాల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.బుధవారం నిర్వహించిన సర్వేలో మైనింగ్ ఏ డి మధుకర్, మైనింగ్ సర్వేయర్ శైలజ, పటాన్ చెరు తాసిల్దార్ భాస్కర్,నాలుగు మండలాల సర్వేయర్లు, అర్.ఐ లు పాల్గొన్నారు.

# ఆప్ గ్రేడ్ అంగన్వాడీ కేంద్రాల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ రాజర్షి షా.**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ జిల్లాలో అప్ గ్రేడ్ అంగన్వాడీ కేంద్రాల్లో పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు .స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం డి ఈ , ఐసిడిఎస్ .డిడబ్ల్యు ఓ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ జిల్లాలో అప్ గ్రేడ్ అంగన్వాడీ లో, పెండింగ్ లో ఉన్న త్రాగునీరు, వాటర్ ట్యాంక్,లు మరుగు దొడ్లు , కుళాయి ల ఏర్పాటు పూర్తి చేయాలి అని అధికారులకు అదేశించారు. నారెగ పథకం లో అసంపూర్తి గా ఉన్న భవనల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. జిల్లా లో ఉన్న అప్ గ్రేడ్ అంగన్వాడీ కేంద్రాల్లో జరిగిన పనులను,పెండింగ్ పనులు ఏ మేరకు జరిగినవో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టరు రమేష్ ,డి. ఈ, డిడబ్ల్యు ఓఅధికారి బ్రహ్మజి,ఇందిరా,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



మేజర్ న్యూస్, నంగునూర్:- స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు బోధించారు.పాఠశాల విషయ బోధకులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయులుగా రంగు స్పందన,ఎంఈఓ రంగు సౌమ్య, డీఈవో భార్గవి,డిప్యూటీ డిఇఓ స్వాతి,ఉత్తమ ఉపాధ్యాయులు గా వర్షలహరి,బ్రహ్మచారి వ్యవహరించారు.ఉపాధ్యాయులైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధించే విధానం విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచడంలో భాగంగా చదువు నేర్పించే విషయంలో ఉండాల్సిన తీరు ఎంతో కష్టమని వారు వివరించారు.విద్యార్థులంతా మాకు సహకరించారు,మేము బోధించే పాఠాలను శ్రద్ధగా విన్నారని తెలిపారు.ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించిన రంగు స్పందన ఉపాధ్యాయ వృత్తి ఎంతో నీ బద్దతతో కూడినదని అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయుల ను సమాజం గౌరవ విస్తుందని వివరించారు.విద్యార్థిని విద్యార్థులకు వేదికపై వారి స్పందనలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తొంట కనకయ్య, ఉపాధ్యాయులు, మురళీకృష్ణ, తిరుపతి,శ్రీనివాస్ రెడ్డి,మధుకర్,లక్ష్మి నరసయ్య,లలిత, అనిత,ప్రశాంత, పాఠశాల విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు పనిచేయాలి



మేజర్ న్యూస్,నంగునూర్:- పార్టీ బలోపేతం కోసం పదవీ ఉన్న లేకున్నా నాయకులు,కార్యకర్తలు అంకిత భావంతో పని చేయాలని సిద్దిపేట బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి అన్నారు, నూతన అధ్యక్షుడిగా నియామకం తర్వాత ఆయన బుధవారం నంగునూరులోని నల్ల పోచమ్మను దర్శించుకున్న అనంతరం కార్యకర్తలు జిల్లా అధ్యక్షునికి సన్మానం చేశారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ లోకసభ ఎన్నికలు సమీపిస్తున్నందున పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి మోడీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మెదక్ లోకసభ సీటు కైవసం చేసుకునే విధంగా కృషి చేయాలని కోరారు, ఈకార్యక్రమంలో నాయకులు మాల్యాల రాజు,చౌడుచర్లవెంకట్ రామిరెడ్డి,పల్లపురెడ్డి రజనికర్ రెడ్డి పేరాల. తిరుపతి రావు పరకాల.తిరుపతి రెడ్డి అమిరిశెట్టి. ప్రవీణ్ పప్పు. సురేందర్ రెడ్డి వాసరా. యాదమల్లు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను...

## ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**: ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి**





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల కేంద్రనికి బుధవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గారికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ.చంద్రశేఖర్ రెడ్డి వారికి స్వాగతం పలికి పూలమాల శాలువా తో సన్మానం చేసిన స్థానిక సర్పంచ్ సప్న శంకరయ్య స్వామి గ్రామానీలో పంచాయతీ భవనం గ్రంథాలయం ఉన్నత పాఠశాల అదనపు గదులు కస్తూర్బా బాలిక పాఠశాల అదనపు గదులు ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మరియు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని వారు అన్నారు వారికి గ్రామ సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ సుధాకర్ నాయక్ గారికి స్థానిక సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి ఎంపిటిసి పిరప్ప కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట ఖేడ్ ఎంపీపీ తనయుడు రమేష్ చౌవాన్ జెడ్పిటిసి రాఘవరెడ్డి ఎంపీపీ మహిపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి మాజీ జెడ్పిటిసి రవి మహేశ్వర్ సెట్ మధుసూదన్ శివాజి పటేల్ జలీల్ తుకారాం సాల్మన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ జయరాజ్ రాజేందర్ నగేష్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్యామ్ వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీ లు వార్డ్ సభ్యులు నియోజకవర్గ నేతలు మండల కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచులు,వార్డ్ మెంబర్ ల పదవీకాలం జనవరి 31వ తారీకు తో ముగుస్తుంది,కావున బుధవారం నాడు రాయికోడ్ లోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పాలకవర్గాన్ని మండల అధికారులు శాలువలు, పులమాలలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకడం జరిగింది,ఈ సందర్భంగా వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులను,పంచాయతీ సిబ్బందిని కూడా సన్మానించారు,





సర్పంచ్ కేదారినాథ్ పాటిల్ మాట్లాడుతూ అధికారం చేపట్టిన దగ్గర్నుంచి మా పాలకవర్గం సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది గ్రామస్థుల సహకారంతో గ్రామంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా తీర్చడం జరిగిందని గ్రామ అభివృద్ధిలో మాకు సహకరించిన అందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

అలాగే ఎంపీడీఓ వెంకటేశం మాట్లాడుతూ గత 5సంవత్సరాల నుండి సర్పంచులు, ఉప సర్పంచ్ లు,వార్డ్ మెంబర్ లు,సిబ్బంది గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, బుధవారం తో వారి పదవీకాలం ముగియనుండడంతో,ఇక నుంచి ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గం ఏర్పడే వరకు అన్ని గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ లు,పంచాయతీ కార్యదర్శుల పాలన కొనసాగుతుందని తెలిపారు

ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్,ఉప సర్పంచ్ రామక్రిష్ణ, వార్డ్ మెంబర్లు,ఎంపీడీఓ వెంకటేశం,ఎంపీఓ రాంకిషన్, ఏపిఎం నర్సింలు, ఈసీ విష్ణు,జూనియర్ అసిస్టెంట్ శ్యామ్,పలువురు అధికారులు,రాయికోడ్ మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు లక్ష్మన్,గ్రామ పంచాయతీ కార్యదర్శి గోవింద్,పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లాంపూర్‌లో పంచాయతీ పాలక వర్గానికి ఘనంగా సన్మానం

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ సర్పంచులు వార్డు సభ్యుల ఐదేళ్ల పదవీ కాల పరిమితి బుదవారం రోజుతో ముగిసి పోతున్న సందర్భంగా తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పాలక వర్గ సభ్యులకు గ్రామస్తులు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. మహిళా సర్పంచి జంగం సుకన్య రమేష్ లతో పాటు ఉపసర్పంచ్ లక్ష్మణ్ ఏడుగురు వార్డు సభ్యులను శాలువాలు కప్పి ఫోటో అల్బంలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ఐదేళ్ల తన పదవీ కాలంలో గ్రామస్తుల సహకారంతో, అధికారుల ప్రోత్సాహంతో అనేక గ్రామ స నెరవేర్చాలని,ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి అపదలో కష్టమొచ్చినా, నష్టమొచ్చినా అండగా ఉండి శాయశక్తులా పనిచేశానని తెలిపారు.తన పదవీకాలం గుర్తుండి పోయేలా గ్రామానికి తన సొంత ఖర్చులతో 24 గంటలు పనిచేసే విధంగా అంబులెన్స్ వాహన సదుపాయాన్ని కల్పించినట్లు తెలిపారు.తనకు సహకరించిన



గ్రామస్తులకు సర్పంచి ధన్యవాదాలు తెలిపారు.సన్మానం పొందిన వారిలో సర్పంచి,ఉపసర్పంచ్ తో పాటు పంచాయతీ వార్డు సభ్యులు కొండపురం పోచమ్మ, బెస్త వీరమని,కుంట రవీందర్, జోడు అనసూయ, కుమ్మరి మల్లమ్మ, లంబాడీ జయరామ్,అనసూయ పంచాయతీ కార్యదర్శి కల్యాణి మొదలగు వారు ఉన్నారు.

# తిరుమల పాదయాత్ర చేస్తున్న భక్తులను సన్మానించిన కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీకి చెందిన పలువురు భక్తులు తిరుమల తిరుపతికి పాదయాత్రగా వెళ్తున్న నేపథ్యంలో కర్నూలు జిల్లా ఓర్వకల్ సమీపంలో మార్గ మధ్యమున బీ.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి వారిని ఆత్మీయంగా పలకరించి ఘనంగా సన్మానించారు. లోక కళ్యాణం కోసం తలపెట్టిన మహా పాదయాత్ర జయప్రదంగా జరగాలని అకాంక్షించారు. దైవభక్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. అదేవిధంగా రానున్న ఎంపీ ఎలక్షన్స్ లో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి అశీస్సులతో బీ.ఆర్.ఎస్ పార్టీ అన్ని స్థానాల్లో అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం వారికి పండ్లు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు , నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి , భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రఘునందన్

తూప్రాన్ మేజర్ న్యూస్. తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలో మెయిన్ రోడ్డు పై ఏర్పాటైన శ్రీరామ్ షాపింగ్ మాల్ ను బుధవారం బీజేపీ నేత దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కూడా హాజరయ్యారు. షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో కౌన్సిలర్ నర్సోజీతో పాటు పలువురు బీజేపీ,కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధి లక్ష్యంతోనే పనిచేశాం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల పదవీకాలం పూర్తవుతున్న సందర్భంగా ఈరోజు బుధవారం నాడు వారికి గ్రామం తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుందేన రాజు ఉప సర్పంచ్ నల్లోల్ల సునీల్ కుమార్ మాట్లాడుతూ పూర్తయిన ఐదేళ్లలో గ్రామాభివృద్ధి లక్ష్యంతో పార్టీలకతీతంగా పాలకవర్గం పనిచేయడం జరిగింది అన్నారు. వార్డు మెంబర్లు ఐదేళ్లపాటు తమకు ఎంతగానో సహకరించడం జరిగింది అన్నారు. వార్డు మెంబర్లు మన్నే సద్గుణ, నిజాంపురం శోభారాణి, నాలాపురం చంద్రశేఖర్, షేర్ల ఇందిరా, బైసగారి అనసూయ, క్యాసారం అనసూజ, ఎర్రగొల్ల అంజమ్మ, గౌరనీ కృష్ణ, బేగరి బాలమణి, ఆసన్న గారి సత్యానందం, అంగోడిపేట వెంకట్ గౌడ్ వీరికి గ్రామం తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బేగరి సునీత సుధాకర్, పంచాయతీ కార్యదర్శి కొండాపురం రాజు, నంది కంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి డి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బజాజ్ గోల్డ్ ఫైనాన్స్ ప్రారంభం

## తూప్రాన్ సిఐ ఆర్ కృష్ణ



తూప్రాన్ మేజర్ న్యూస్ : ,తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కన ఏర్పాటుచేసిన. బజాజ్ గోల్డ్ లోన్ ఫైనాన్స్ సంస్థను తూప్రాన్ సీ. ఐ అర్.కృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫైనాన్స్ ఏరియా మేనేజర్ సురేందర్ మాట్లాడుతూ ఈప్రాంత ప్రజలకు బంగారం నగలపై తక్కువ వడ్డీకి రుణాలు అందజేయాలనే ఉద్దేశ్యంతో తమ సంస్థ ముందుకొచ్చి ఇక్కడ గోల్డ్ ఫైనాన్స్ బ్రాంచిని తెరిచినట్లు పేర్కొన్నారు. తమ ఫైనాన్స్ లో 83 రూపాయల నుంచి వడ్డీ ట్ రేటు మొదలవుతుందని ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫైనాన్స్ మేనేజర్ రాజు, రాంబాబు మొదలగువారు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సంఘాల అధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వోన్నత పాఠశాల అవరణంలో బుధవారం ఎస్టీయూ,టీఎస్ యూటీఎఫ్,డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను మార్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి ఘనంగ సన్మానించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను సత్వరం పరిష్కరించేల ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని ఉపాధ్యాయ సంఘాల కార్యవర్గ సభ్యులు వినతిపత్రమందజేశారు.ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు,ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్,మండలాధ్యక్షుడు శంకరాచారి,ప్రధాన కార్యదర్శి రవీందర్,డీసీసీ రాష్ట్ర కౌన్సిలర్ ప్రవీణ్ కుమార్,టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గిరిబాబు,మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి,నాగయ్య,సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# వేలల్లో పర్వాతారోహకులను సృష్టించాలనేదే నా లక్ష్యం : పూర్ణ



పటాన్ చెరు మేజన్ న్యూస్ ;
భవిష్యత్తులో మరో వెయ్యి మంది పూర్ణ (పర్వతారోహకు) లను సృష్టించాలనేది తన లక్ష్యమని, తనకు మద్దతునిచ్చిన సమాజానికి తిరిగి ఇవ్వాలనేదే తన ఆకాంక్ష అని ఎవరెస్ట్ పర్వతారోహకురాలు, ప్రపంచంలోని ఏడు ఎత్తయిన శిఖరాలను అధిరోహించి, ప్రస్తుతం ట్రాన్సెండ్ పర్వతారోహక శిక్షణ సంస్థ (టార్క్) డెరైక్టర్ పూర్ణ మాలావత్ చెప్పారుఅమృత్కాల్ విమర్శ వికసిత్ భారత్-202సంగ పరంపరలో భాగంగవిభిన్న అభివృద్ధి కార్యక్రమాలపై క్రీడల ప్రభావం, భారత విధానానే అంశంపై బుధవారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. యువతను, మరీ ముఖ్యంగా మహిళలు, బాలికలు, వారి కలలను సాధించడానికి ప్రోత్సహించాలనే తన ప్రగాఢ వాంఛను ఆమె వ్యక్తపరిచారు. స్పష్టమైన దృక్పథాన్ని కలిగి ఉండడం, ఎప్పటికీ వెన్నుచూపకపోవడం, సవాళ్లకు పరిష్కారాలను కనుగొనడం యొక్క ప్రాముఖ్యతను అమె నొక్కిచెప్పారు. పూర్ణ తన తల్లిదండ్రులు, గురువు ఆర్.ఎస్. ప్రవీణ్కుమార్, శిక్షకుడు శేఖరబాబు తదితరులు తన ప్రయాణంలో ఇచ్చిన మద్దతు, మార్గదర్శనాలను ఈ సందర్భంగా మననం చేసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖి చర్చించే అవకాశం కల్పించిన గీతమ్కు కృతజ్ఞతలు తెలిపిన పూర్ణ, అక్కడున్న విద్యార్థులకు వారి లక్ష్యాలను సాధించడంలో సహనం, పట్టుదలల ప్రాముఖ్యను నొక్కిచెబుతూ, పెద్ద కలలు కనాలని, కష్టపడి పనిచేయాలని, సరెన ప్రణాళికతో ముందుకు సాగాలని హితవు పలికారు.నిజామాబాద్ జిల్లా, సరికొండ మండలం, పాకాల గ్రామానికి చెందిన పూర్ణ అతి పిన్న వయస్సులోనే (13 సంవత్సరాల నాలుగు నెలలు) ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి అంతర్జాతీయ గుర్తింపు పొందడమే గాక, 2022లో ప్రపంచంలోని ఏడు ఎత్తయిన పర్వత శిఖరాలను అధిరోహించిన వ్యక్తిగా రికార్డు నెలకొల్పారు. ఫోర్బ్స్ ఇండియా- 2020 స్వీయ-నిర్మిత మహిళల జాబితాలో చోటు దక్కించుకోవడమే గాక, ఆమె అద్భుత ప్రర్ణకరేజ్ హాస్ నో లిమిట్(ధైర్యానికి పరిమితి లేదు) పేరిట చలన చిత్రర్ణ పేరుతో అపర్ణ తోట ఆమె జీవిత చరిత్రను రచించిన విషయం విదితమే. పూర్ణ మనోధైర్యం, దృఢ సంకల్పాల నుంచి గీతం విద్యార్థులు, అధ్యాపకులు ప్రేరణ పొందారు. ఆమె సాధికారత సందేశం ప్రాంగణం లోపల, వెలుపల ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది అనడంలో అతిశయోక్తి లేదు.

# గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

- కీర్తిశేషులు సర్పంచ్ పోచయ్యకు ఘన నివాళులు
- పదవిలో ఉన్నా లేకున్నా గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతూ.

: ఇంచార్జ్ సర్పంచ్ మోటీ కృష్ణ



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; ఐదు సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని పటాన్ చెరు మండలం పాశా మైలారం ఇంచార్జ్ సర్పంచ్ మోటీ కృష్ణ అన్నారు. బుధవారం నాడు తాము పదవి చేపట్టి ఐదు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా గ్రామ ప్రజలు వారికి వీడ్కోలు పలికారు.ఇంచార్జ్ సర్పంచ్ మోటే కృష్ణ వార్డ్ సభ్యులని ఘనంగా సన్మానించారు. వారికి జ్ఞాపకాలను బహుకరించారు. ఈ సందర్భంగా ఇంచార సర్పంచ్ మోటీ కృష్ణ కృష్ణ మాట్లాడుతూ సర్పంచ్ పోచయ్య మమ్మల్ని వీడి సర్గస్తులు అయినందుకు వారికి మా అందరి తరపున





నివాళులర్పిస్తున్నామని అన్నారు. తాను ఆశించిన విధంగానే ఇన్చార్జి సర్పంచ్ గా ఉండి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశానని పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు తనకు సహకరించిన ప్రతి ఒక్కరు కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు గ్రామ అభివృద్ధి కోసం పాటుపడినందుకు చాలా సంతోషంగా ఉంది అని సాధ్యం కానీ పనులను సాధ్యం చేసి చూపించామని వార్డ్ సభ్యులు తనకు అన్నివేళలా సహకరించారని గ్రామ కార్యదర్శి కూడా తమకు ఎంతోగానో సహకరించారు వారి సలహా సూచనల మేరకు గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకొని వెళ్ళాము అని అన్నారు. పదవిలో ఉన్నా లేకున్నా తన వంతు సహాయ సహకారాలు గ్రామానికి ఎల్లవేళలా అందిస్తానని. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ,పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది. ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 50కిలోల బియ్యాన్ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మండలం మండలపరిధిలోని అప్పనపల్లి గ్రామ బూత్ అధ్యక్షుడు మామిడిపల్లి కనకరాజు తండ్రి మామిడిపల్లి రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అదేశాల మేరకు 50/కేజీల బియ్యాన్ని వారి కుటుంబానికి అందజేచారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంగరి రవి, దుబ్బాక మండల జనరల్ సెక్రటరీ చర్లపల్లి బాల్ రెడ్డి, అప్పనపల్లి గ్రామ అధ్యక్షుడు తాళం వెంకట్ రెడ్డి, గ్రామ ఉపాధ్యక్షుడు గ్యార యాదయ్య మహిళా అధ్యక్షురాలు అరటి రుక్మవ్వ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన వ్యాధులకు శస్త్ర చికిత్స

## - మెడికే రిచ్ హాస్పిటల్‌లో నలుగురు రోగులకు నాలుగు ఆపరేషన్లు



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: లక్షల్లో ఒకరికి వచ్చే అరుదైన వ్యాధులకు శస్త్ర చికిత్స ద్వారా నలుగురు రోగులకు 4 అరుదైన శాస్త్ర చికిత్సలు నిర్వహించి నయం చేసి రోగులను సాధారణ స్థితికి తీసుకు వచ్చినట్లు సిద్దిపేట మెడికే రిచ్ వైద్యులు తెలిపారు. బుధవారం హాస్పటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ల బృందం మాట్లాడుతూ ఈ 15 రోజులలో నలుగురు రోగులకు నాలుగు రకాల అరుదైన వ్యాధులను గుర్తించి శస్త్ర చికిత్స ద్వారా నయం చేసినట్లు తెలిపారు. ముస్త్యాల గ్రామానికి చెందిన మల్లేశం అనే వ్యక్తికి హార్ట్ బ్లాక్, హార్ట్ ఎటాక్ ,పక్షవాతం మూడు ఒకేసారి రావడం జరిగిందని తెలిపారు. ఇది సాధారణంగా రావడం జరగదని అరుదుగా వస్తుందని వైద్యులు తెలిపారు. దీనితో పేషెంట్ స్థితి పూర్తిగా చేజారిపోయి గుండె వేగం తగ్గడంతో ప్రభుత్వ అసుపత్రికి వెళ్లగా అక్కడి వైద్యులు పరీక్షించి గాంధీ అసుపత్రికి వెళ్లాలని సూచించడంతో రోగి బంధువులు మెడికే రిచ్ ఆసుపత్రికి తీసుకురావడంతో ఇక్కడ శస్త్ర చికిత్స నిర్వహించి పూర్తిగా నయం చేసినట్లు తెలిపారు. సిద్దిపేటకు చెందిన మనీషా అనే మహిళకు లక్షల్లో ఒకరికి వచ్చే అరుదైన ప్లీహం వ్యాధితో బాధపడుతుండగా అట్టి వ్యాధిని స్కానింగ్ ద్వారా గుర్తించి శస్త్ర చికిత్స నిర్వహించి పూర్తిగా న్యాయం చేసినట్లు వైద్యులు తెలిపారు. గంభీర్ పూర్ కు చెందిన రాజేందర్ అనే వ్యక్తికి మోషన్, వామిటింగ్స్, జ్వరం మూడు ఒకేసారి వచ్చి అరుదుగా ఎవరికీ జరగని క్రియాటినైన్ 13 % పెరగడంతో కిడ్నీలు వాపు వచ్చి పూర్తిగా పాడైపోయే దశలో చికిత్స నిర్వహించి నయం చేసినట్లు తెలిపారు. గోనెపల్లి గ్రామానికి చెందిన లింగాచారి అనే వ్యక్తికి తొంటి, నడుము నొప్పి రావడంతో హాస్పిటల్లో సంప్రదించగా లక్షల్లో ఒకరికి వచ్చే అవాస్కులర్ నేక్రోసిస్ అనే అరుదైన వ్యాధిగా గుర్తించి పూర్తిగా పాడైపోయిన తొంటి తొలగించి దాని స్థానంలో హిప్ రిప్లేస్మెంట్ చేసినట్లు తొంటికి ఆపరేషన్ నిర్వహించి పూర్తిగా నయం చేసినట్లు వైద్యులు తెలిపారు. 15 రోజులలో పై నలుగురు వ్యక్తులకు వచ్చిన అరుదైన వ్యాధులను తగ్గించి ఆసుపత్రిలో చక్కని వైద్యాన్ని అందించినట్లు వైద్యులు తెలిపారు. వైద్యులు తమకు పునర్జన్మను ఇచ్చారని చక్కని వైద్యాన్ని అందించారని ఈ సందర్భంగా రోగులు తెలిపారు. సమావేశంలో కార్డియాలజీ డాక్టర్ ఆనంద్ రాజ్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రజనీష్, జనరల్ సర్జన్ డాక్టర్ త్రివిక్రమ్, ఆర్థో సర్జన్ డాక్టర్ కిషోర్ చిట్టా, డాక్టర్ పరిషరాములు, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్‌ల పదవి కాలం ముగుస్తున్న సందర్భంగా సర్పంచ్‌లకు అత్మీయ సన్మానం నిర్వహించిన ఎంపిపి కొత్త పుష్ప లత కిషన్ రెడ్డి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాకలో స్థానిక ఎంపీడీవో కార్యలయం లో బుదవారం సర్పంచ్ ల పదవికాలం ముగుస్తున్న సందర్భంగా దుబ్బాక మండల సర్పంచులకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జడ్పిటీసి కడతల రవీందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ చింతల జ్యోతికృష్ణ, పి ఎ సి ఎస్ చైర్మన్ పేర్ల కైలాసం,దుబ్బాక మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు సద్ది రాజిరెడ్డి, ఎంపీడీవో మరియు ఇతర అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీ లు, సెక్రటరీ లు పాల్గొన్నారు.